ప్రజాశక్తి
ఆదివారం 25 జూన్ 2023 5
అనంతపురం



శోత్రియం భూముల కబ్జాపై
సమగ్ర విచారణ జరిపించాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి పంచాయతీకి చెందిన విలువైన శోత్రియం భూములను అధికార పార్టీ నాయకులు అక్రమంగా పట్టాలు చేయించుకున్నట్లు వచ్చిన వార్తలపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. భూముల విలువ కోట్లల్లో పెరగడంతో వైసిపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జాలకు పాల్పడుతున్నట్లు నిత్యం పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ జిల్లా అధికారులు మౌనంగా ఉండడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు పేదలు ఇళ్ల స్థలాలు కోసం అర్జీలు పెట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే వారికి ఇచ్చేందుకు భూములు లేవంటున్న అధికారులు సమాధానం ఇస్తున్నారన్నారు. పేదలకు ఇలా ఉంటే అధికార పార్టీ నాయకులు మాత్రం కోట్ల విలువైన భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తురన్నారని చెప్పారు. ఇలాంటి కబ్జాలను అడ్డుకోవాల్సిన అధికారులు వారికి సహాయం చేసేలా వ్యవహరించడం సరికాదన్నారు. కొందరు తహశీల్దార్‌లు వారి ఇళ్లను సమాంతర రెవెన్యూ కార్యాలయాలుగా మార్చుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. మాజీ సైనికోద్యోగుల పేర్లతో, సాగు అనుమతి పేర్లతో నకిలీ పట్టాలు సష్టించుకుని యథేచ్ఛగా భూ కబ్జాలు చేస్తున్న విషయాన్ని అధికారుల దష్టికి తెచ్చినా చర్యలు లేవన్నారు. అనంతపురం మండలంలో ప్రభుత్వ స్థలాల్లో, నకిలీ పట్టా భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడంలో ముందుండే అధికారులు శోత్రీయం భూములు కబ్జా అవుతుంటే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. అక్రమంగా పట్టాలు పొంది భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆ భూములను ఇళ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



చిరువ్యాపారులకు షాక్..!

మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా మారింది చిరు వ్యాపారుల పరిస్థితి. కోవిడ్ సమయం నుంచి ఇప్పటికీ వ్యాపారాలు ముందున్న స్థాయికి చేరుకోలేదు. అసలే వ్యాపారాలు తగ్గి ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇప్పుడు ప్రభుత్వం వేస్తున్న విద్యుత్ ఛార్జీల భారం మరింత కుంగదీసేలా మారింది. ట్రూ అప్, సర్‌ఛార్జీల పేరుతో గతంలో వచ్చే దానికంటే వంద శాతం అధికంగా బిల్లులు వస్తుండటంతో ఏమి చేయాలో పాలుపోని ఆందోళన స్థితిలో చిరువ్యాపారులు, వినియోగదారులు పడ్డారు. అన్ని కేటగిరీలపైనా ఈ అదనపు భారాలు పడ్డాయి. గృహాలు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు అన్నింటికీ ట్రూ అప్, సర్‌ఛార్జీల భారం పడుతోంది. యూనిట్ పై ట్రూఫ్ అప్ ఛార్జీ పేరుతో 23 పైసలు, సర్‌ఛార్జీ కింద 40 పైసలు ఇలా రెండు రకాలుగానూ వినియోగదారుడిపై బాదుడు పడుతోంది.

- వంద శాతం వరకు పెరిగిన విద్యుత్ ఛార్జీలు
- తొమ్మిది నెలలకు రూ.180 కోట్ల వరకు అదనపు భారం
- అన్ని తరగతుల ప్రజలపై బిల్లుల భారం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో 12.99 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో హెచ్‌టి సర్వీసులు (భారీ పరిశ్రమలు) 817 ఉన్నాయి. ఎల్‌టి కింద నెలకు రూ.92.97 కోట్లు కాగా, జూన్ నెలలో వేసిన బిల్లులు రూ.102.46 కోట్లు. అంటే నెలకు ఎల్ సర్వీసుల ద్వారా అదనంగా వినియోగదారులపై పడిన భారం రూ.9.49 కోట్లు, అదే హెచ్‌టి కింద నెలకు రూ.200.22 కోట్లకుగానూ, రూ.211.18 కోట్లు అదనపు ఛార్జీలు వేశారు. అంటే దీనిపై అదనంగా రూ.10.98 కోట్లు భారం పడింది. ఈ లెక్కన ఒక్క నెలకు రూ.20కోట్లు అదనంగా ఛార్జీలు పెరిగాయి. వీటన్నింటి పరిధిలో నెలకు సగటున రూ.20 కోట్ల వరకు అదనపు భారం ప్రజలపై పడనుంది. ఈ పెంపుదల వచ్చే మార్చి వరకు వరకు అంటే తొమ్మిది మాసాల వరకు ఉండనుంది. మొత్తం ఉమ్మడి జిల్లాపై రూ.180 కోట్లకుపైగా అదనపు భారం పడనుంది.

విద్యుత్ బిల్లులు దాదాపు రెండింతలు

అంతకు మునుపు నెలకు సగటున రూ.450 వరకు కరెంటు బిల్లు వచ్చేది. ఈ నెల ఏకంగా రూ.825 వచ్చింది. దాదాపు రెండింతలు పెరిగింది. ఇంటిది అలాగే పెరిగింది. నెలకు రూ.150 వచ్చేది, ఈసారి రూ.350కు పెరిగింది. అసలే వ్యాపారాల్లేవు. ఇప్పటికే గ్యాస్, టీ పొడి, పాల ధరలు పెరిగాయి. మరోవైపు కోవిడ్ సమయం నుంచి వ్యాపారాలు ముందులాగా జరగడం లేదు. ఇప్పుడు కరెంటు బిల్లుల భారం ఇంత పెద్దఎత్తున వేస్తే సామన్యుడు బతికేదెట్టా...పెరుగుతున్న ధరలకు తగ్గట్టు వ్యాపారాలు పెరగడం లేదు. చాలా ఇబ్బందికరంగా మారింది.

నిస్సార్, టీ షాపు నిర్వాహకుడు, అనంతపురం నగరం.

షాపు బిల్లు... ఇంటి బిల్లు రెండూ పెరిగాయి

జిరాక్స్ కేంద్రం నడవాలంటే తప్పకుండా కరెంటుతోనే పని. ఒకవైపు కరెంటు బిల్లులు క్రమక్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. పోయిన నెల వరకు కరెంటు బిల్లు నెలకు రూ.1500 వరకు వచ్చేది. ఈ నెల అది ఏకంగా రూ.2500 పెరిగింది. ఇంటి కరెంటు బిల్లు కూడా అదే రకంగా రెండింతలు పెరిగింది. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామంటూ ఈ రకమైన భారాలు పరోక్షంగా ప్రజలపై వేయడం సరైంది కాదు. ఇప్పుడు పెరిగిన భారం ఈ ఒక్క నెలే అనుకుంటే కాదు.. మార్చి వరకు ఇదే రకంగా ఉంటాయని అంటున్నారు.

రామాంజినేయులు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు.

వచ్చే ఆదాయం కరెంటు బిల్లుకే సరిపోయేలాగుంది

నెలనెలా ఇంటికీ, పిండిమిషన్ కలిపి మొత్తం రూ.3000 వరకు బిల్లు వచ్చేది. కాని ఈ నెల ఏకంగా రూ.8 వేలు కరెంటు బిల్లు వచ్చింది. ఇంత పెద్దఎత్తున ఎందుకు పెరిగిందంటే అధికారులెవరూ ఏమి సమాధానం చెప్పరు. మా చేతుల్లో ఏమీ లేదని అంటున్నారు. పిండిమిషన్‌కు వచ్చి పిండి పట్టించుకునే వారే తగ్గిపోతున్నారు. ఆదాయం బాగా తగ్గిపోతున్న సమయంలో ఇప్పుడు ప్రభుత్వం ఇటువంటి భారాలు మోపడం మరింత ఇబ్బందికరంగా మారుతోంది. పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించాలి.

మహమ్మద్ అలీ, పిండిమిషన్ నిర్వాహకుడు.



ఆటోస్టాండ్‌ను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధం భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ న్యూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని లక్ష్మీనగర్‌లో ఆటోస్టాండ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు చలానాల వేస్తూ పోలీసులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అలాగే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర న్యూటౌన్ అధ్యక్షులు గుర్రాజు, కార్యదర్శి ముత్తుజ, ఆటో యూనియన్ ఓల్డ్‌టౌన్ కమిటీ కార్యదర్శి ఎన్టీఆర్ శ్రీనివాసులు, న్యూ టౌన్ కార్యదర్శి ఆదినారాయణ, అవాజ్ నగర న్యూ కమిటి కార్యదర్శి ఇర్ఫాన్, ఆటో యూనియన్ ట్రెజరర్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

'జగనన్న సురక్ష'పై నిర్లక్ష్యం వద్దు..:కలెక్టర్ గౌతమి - ప్రభుత్వ లక్ష్యాన్ని అందరూ అర్థం చేసుకోండి : ఎమ్మెల్యే అనంత



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

"జగనన్న సురక్ష కార్యక్రమంను రొటీన్‌గా చేయద్దు. అందరికీ కమిట్‌మెంట్ ఉండాలి. బాధ్యతగా ఫీల్ కాకుంటే వెళ్లిపోండి. ఈ కార్యక్రమంపై ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ సేకరిస్తాం. థర్డ్‌పార్టీ ఎవాల్యుయేషన్ ఉంటుంది. కమాండ్ కంట్రోల్ రూం నుంచి కాల్స్ చేస్తాం. ఎక్కడైనా సచివాలయ సిబ్బంది రాలేదు, వాలంటీర్లు మాత్రమే వచ్చారు. లేదా ఇద్దరూ రాలేదు వంటి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించను" అని అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లకు హెచ్చరించారు. శనివారం నగరంలోని రహమత్ నగర్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో కలిసి 'జగనన్న సురక్ష' గృహ సందర్శన కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇళ్ల వద్ద డేటా ఎలా సేకరిస్తున్నారో చూసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ప్యాకెట్ క్యాలెండర్‌ను ప్రతి ఇంటికీ అందించాలని కలెక్టర్ సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి క్యాంపుల వివరాలను ముందుగానే తెలియజేయాలన్నారు. ఈ నెలాఖరు వరకు డేటా సేకరించే సమయంలోనే సంబంధించి డాక్యుమెంట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ఎక్కడెక్కడ క్యాంపులు నిర్వహిస్తారు, అక్కడ ఏపి సేవలు ఉచితంగా అందిసాము, అనే వివరాలను తెలపాలన్నారు. అనంతరం స్థానికులతో కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత మాట్లాడారు. సచివాలయాల వద్ద సేవలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. గతంలో ఏ సమస్య పరిష్కారం కోసమైనా సచివాలయానికి వెళ్లారా, అక్కడ సిబ్బంది స్పందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమ సమాచారం తమకు రాలేదని కొందరు చెప్పడంతో సమస్య ఎందుకొచ్చిందో ఆరా తీశారు. సిబ్బంది తీరుపై అసంతప్తి వ్యక్తం చేశారు. వాట్సాప్ సమాచారంతో పాటు ఎస్ఎంఎస్‌లు, వాయిస్ రికార్డింగ్ ద్వారా సమాచారం చేరవేయాలన్నారు. ఉద్యోగులు, వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ఎందుకు కార్యక్రమం చేస్తోంది, ఇది ఎలా ఉపయోగడపడుతుందో సమగ్రంగా తెలియజేయాలని కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత స్పష్టం చేశారు. ఎంతో ఉన్నత లక్ష్యంతో జగనన్న సురక్ష చేపడుతున్నామని, విధి నిర్వహణ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించొద్దన్నారు. గడప గడపకు వెళ్లే సమయంలో ఎలాగైతే స్థానికులకు సమాచారం ఇచ్చామో అదే విధంగా జగనన్న సురక్ష సమాచారం ప్రతి ఇంటికీ వెళ్లాలని ఎమ్మెల్యే అనంత తెలిపారు. కాగా కొందరు సిబ్బంది యూనిఫాం వేసుకోకపోవడంపై కలెక్టర్ గౌతమి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం జరిగే సమయంలో యూనిఫాం తప్పనిసరిగా వేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్ హసీనా, కో ఆప్షన్ సభ్యురాలు మార్త, డివిజన్ కన్వీనర్ సుకేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్య,ఉపాధి కల్పనలో అత్యుత్తమ ప్రగతి
జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

విద్య, ఉపాధి కల్పనలో అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆత్యుత్తమ ప్రగతి సాధించినట్లు ఉపకులపతి రంగజనార్ధన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెఎన్‌టియు కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ అయిన టీసీఎస్‌లో 118 మంది, సిటీస్‌లో 59 మంది, ఇన్ఫోసిస్‌లో 21 మంది, హెట్రో ల్యాబ్స్‌లో 15 మంది, ఐబిఎంలో ఆరుగురు ఉపాధి అవకాశాలు పొందినట్లు తెలిపారు. వీటిలో ఎక్కువ ప్యాకేజీ కంపెనీలు టిసిఎస్ రూ.7.2 లక్షలు, ఫాస్టెట్ సిస్టమ్స్ రూ.10.08 లక్షలు, మ్యూవర్క్ టెక్నాలజీ రూ.8.5 లక్షల వార్షిక వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలకు ఉన్న ప్రత్యేకతను నిలుపుకుంటూనే విద్య, ఆటలు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి లాంటి వాటిలో కూడా రాణించి రాష్ట్రపతితో అవార్డు పొందినట్లు తెలిపారు. అత్యధిక మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులందరినీ విసితోపాటు రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్‌మెంట్ అధికారిణి వి.సుమలత, కళాశాల ప్రిన్సిపాల్ పి.సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.భవాని, తదితరులు అభినందించారు.

విద్యుత్ భారాలపై 30న నిరసనలు
వామపక్షాల నాయకులు


ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ ఎడిఇ కార్యాలయం ఎదుట నిరసనలు తెలియజేయనున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ తెలిపారు. శనివారం స్థానిక హంపిరెడ్డి భవనంలో సిపిఎం నాయకులు సాకే నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.4500 కోట్ల భారం మోపిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరింతగా సర్‌ఛార్జీ పేరుతో రూ.12వేల కోట్ల భారం మోపేందుకు సన్నద్ధం అవుతోందన్నారు. గతంలో విద్యుత్ భారాలను అధికంగా వినియోగించే సంపన్నులు, పరిశ్రమలకు పెరుగుదల అధికంగా ఉండేదని, ఇప్పుడు భారాన్ని పేద, సామాన్య ప్రజలపైనా ఒకే రీతిన మోపేందుకు ఈ ప్రభుత్వం సిద్ధపడుతోందన్నారు. స్మార్టు మీటర్లు అదానీ కంపెనీ కోసమే తీసుకొస్తోందని మండిపడ్డారు. ప్రజలు కూడా గడప గడపకూ, జగనన్న సురక్ష పేరుతో వైకాపా నాయకులు, అధికారులు తమ ఇళ్ల వద్దకు వచ్చినపుడు ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ భారాలను తక్షణం ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజల్ని కలుపుకుని పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు డి.శ్రీనివాసులు, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్, సిపిఐ నాయకులు రామంజి, ఈశ్వరయ్య, మహిళా నాయకురాళ్లు రంగమ్మ, జ్యోతి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, వెంకీ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ ధ్యేయం
ఎంపి తలారి రంగయ్య, విప్ కాపు



మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎంపి తలారి రంగయ్య, విప్ కాపు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని ఎంపి తలారి రంగయ్య, విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో మాజీ సర్పంచి కోటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా ఇంటి పట్టాలు ఇవ్వలేదని, విద్యుత్ లైన్లు నేలకూలి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వేదవతి నుంచి ప్రత్యేక పైప్‌లైన్ వేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఎంపి స్పందిస్తూ వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, జడ్పిటిసి నీలవేణి, వైపిపి కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఉప ఎంపిపి రమేష్, సర్పంచులు పరమేశ్వర, కృష్ణ, తిప్పేస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ షకీలా, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, స్టోర్ డీలర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలు
ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని 48వ డివిజన్‌లో ఉన్న ఇందిరాగాంధీ నగర పాలక ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ నాలుగేళ్లుగా విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడునేడు కింద మూడు విడతల్లో స్కూళ్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ వారీగా ఉపాధ్యాయుల నియామకం చేస్తున్నామన్నారు. ఇంగ్లీష్ మీడియం తీసుకుచ్చి విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించేలా చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందనఆనరు. కాగా సిఎం జగన్ ప్రత్యేకంగా కేటాయించిన రూ.25 కోట్లతో పాటు గడప గడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మంజూరైన రూ.17.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నాలుగైదు నెలల్లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులు, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజేశ్వరి, శేఖర్‌బాబు, ఇసాక్, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు రాధాకృష్ణ, రామచంద్ర, భారతి, చిన్నపరెడ్డి, లింగాల శివశంకర్‌రెడ్డి, ఖాదీ, బండారు మహేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, మణికంఠారెడ్డి, జయచంద్రనాయుడు, శైలజ, ప్రసన్న లక్ష్మి, సుధాకర్, విశ్వనాథ్, డిష్ మధు, సురేష్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం, కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీల వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా కరెంటు ఛార్జీలు పెంచుతూ పేదల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. ప్రజల కళ్లుగప్పి దొడ్డిదారిన సర్దుబాటు పేర్లతో భారం మోపడం తగదన్నారు. ఇది చాలదన్నట్లు స్మార్ట్ మీటర్ల పేరుతో సామాన్యులను నడ్డి విరుస్తూ, కార్పొరేట్ల జేబులు నింపాలని చూస్తోందన్నారు. గతంలో రూ.80 వస్తున్న కరెంట్ బిల్లు అమాంతంగా రూ.450 వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదలకు ఉచిత పథకాలతో రూ.10 ఇచ్చి, పన్నుల రూపంలో రూ.100 లాక్కోవడం అధికార పార్టీకే చెల్లిందన్నారు. వెంటనే విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, శ్రీనివాసులు, సిద్ధప్ప, మురళి, సంపత్, కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓబులేసు, పార్టీ నాయకులు సోనియా సీన, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష, కాంగ్రెస్ నాయకులు

చిరుధాన్యాల సాగు లాభదాయకం : ఎఒ

ప్రజాశక్తి-అనంతపురం

చిరు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకమని అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారిణి జె.శశికళ సూచించారు. శనివారం స్థానిక చియ్యేడు, పూలకుంట, మన్నీల గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇందులో భాగంగా మట్టి పరీక్ష, మట్టి నమూనా సేకరణ, పీఎం.కిసాన్ ఈ-కెవైసీ, వేరుశనగ విత్తన పంపిణీ, చిరుధాన్యాల ఆవశ్యకత, సాగు వివరాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి ఎడిఎ శైలజాకుమారి, అనంతపురం వ్యవసాయవిస్తరణ అధికారి మురళీకృష్ణ, శ్వేతా, గ్రామ ఉద్యాన వన అధికారిణి భువనేశ్వరి, పూలకుంట ఎంపిటిసి భాస్కరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సామాన్యులకు భూ రక్షణ "సవాల్"

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



రోజురోజుకూ భూమి విలువ పెరుగుతూపోతోంది.. దీంతో ఏదోక రకంగా భూమిని దక్కించుకుంటే కోటీశ్వరులపైపోతామని కొంత మంది పలుకుబడి కలిగిన నేతలు, అధికార అండదండలున్న వారు ప్రయత్నిస్తున్నారు. చిన్నపాటి లొసుగు దొరికినా ఆ భూమిపై కన్నేసి కాజేస్తున్నారు. దీంతో సామాన్యుడికి భూమిని రక్షించుకోవడం పెద్ద సవాల్‌గా మారుతోంది. భూమి ఎవరు ఎత్తుకుపోతారులే అనుకుంటే పోరాబాటే అన్న విధంగా మారిపోయింది. భూమి ఎక్కడికిపోకపోయినా రికార్డులు మాత్రం తారుమారు అయిపోతున్నాయి. ఆపై భూమి తమదేనని ఎంత చెప్పుకున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. ఈ రకంగానే అనంతపురం నగరంలో ఈ వారంలో ఒక వ్యక్తి తాను కొన్న భూమిని కాపాడుకునే క్రమంలో చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండాపోయింది. న్యాయం వైపు నిలబడి సామాన్యుడికి అండగా ఉండాల్సిన అధికారులు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారిపోయారు. దీంత విసిగి వేసారిన ఒక వ్యక్తి చేసేది లేక ప్రాణాలను బలితీసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గత వారంలో హాట్ టాపిక్‌గా మారింది. అంతక మునుపు ఒక విద్యా సంస్థల యజమాని ఆత్మహత్య చేసుకున్నారు. దీని వెనుక కూడా అధికార పార్టీ నేతల భూ ఒత్తిళ్లు ఒక కారణమన్న ప్రచారమూ సాగుతోంది. భూమిపై ఎక్కువ పెట్టుబడులు పెట్టిన ఆ వ్యక్తి రుణ భారాన్ని తగ్గించుకునేందుకు తనకున్న విలువైన భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నం చేస్తే అధికారం అడ్డుపడటంతో దిక్కుతోచక ఆత్మహత్యకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. తాజాగా శనివారం నాడు కూడా ఇదే రకమైన ఘటన ఒకటి చోటు చేసుకుని పోలీసు స్టేషన్ వరకు వెళ్లింది. యువ నాయకుడిగానూ, వైద్యుడిగానున్న ఒక నాయకుడు సేవా కార్యక్రమాల్లో ముందుంటారు. ఆయన కూడా తమ సమీప బంధువులపైనే ఆస్తి వివాదాల్లో బంధువులపై దాడి చేయించారన్న ఆరోపణలున్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ భూములు కాజేసిన వందల ఎకరాలను తమ వశం చేసుకుంటున్నారు. తాజాగా అనంతపురం రూరల్ మండలం పరిధిలోని కామారుపల్లిలో, గార్లదిన్నెలో, అంతకు మునుపు కూడేరు, పుట్లూరులో ఇలా అనేక మండలాల్లో విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయన్న విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిపై విచారణకు ఆదేశించినట్లు ఉన్నతాధికారులు చెప్పారు. అయితే ఆ విచారణల్లో ఏమి తేల్చారన్నది ఇప్పటికీ అంతుబట్టని రహస్యంగానే ఉండిపోతున్నాయి. ప్రయివేటు భూములైనా, ప్రభుత్వ భూములైనా ఖాళీగా ఉన్నాయంటే రాత్రికి రాత్రికి రికార్డుల్లో మార్పులు జరిగి మారిపోతుండటంతో సామాన్యుల్లో కునుకు రాని పరిస్థితి నెలకొంది. వాటిని కాపాడు కోవడం ఎలాగో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఒకవైపు సమగ్ర సర్వేలు నిర్వహించి శాశ్వత భూ హక్కు పత్రాలను ఇస్తామని చెబుతోంది. కాని ఆ హక్కు పత్రాలు ఎవరికి దక్కనున్నాయన్న ఆందోళన సైతం సామాన్యుల్లో నెలకొంది. ఈ మొత్తం వ్యవహారంలో రెవెన్యూ క్షేత్ర స్థాయి సిబ్బంది పాత్ర కూడా స్పష్టంగానున్నట్లు అనేక సందర్భాల్లో స్పష్టమైంది. అయితే ఆ ప్రమేయం అంత వరకేనా పైస్థాయి వరకు ఉంటోందా అన్నది కూడా తెలియడం లేదు. ఏది ఏమైనా భూమిని కాపాడుకోవడం ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారుతోంది. బలమూ, అధికారమున్న వారి చేతుల్లోకి బలవంతంగా చేరబడుతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం.

'జగనన్న సురక్ష'తో అర్హులందరికీ న్యాయం

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని 18వ డివిజన్ పరిధిలో ఉన్న గుల్జార్‌పేటలోని 25,26 సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మేయర్ వసీం ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలు, వివిధ పథకాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అర్హత ఉండి ఏ ఒక్క లబ్ధిదారుడూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనేదే సిఎం జగన్ ఆశయమన్నారు. అందుకోసమే పారదర్శకంగా ప్రతి ఇంటినీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు ముంతాజ్‌బేగం, కమల్‌భూషన్, అనిల్‌కుమార్, కమిషనర్ రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 1 నుంచి నగరంలో ప్రత్యేక క్యాంపులు

జూలై 1వతేదీ నుంచి అనంతపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని 74 సచివాలయాలను 12 క్లస్టర్లుగా విభజించామన్నారు. వీటి నిర్వహణకు మూడు బృం దాలను ఏర్పాటు చేశామన్నారు. రోజుకు క్లస్టర్ వారిగా రెండు నుంచి నాలుగు ప్రాంతాల్లో జగనన్న సురక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందజేయనున్నట్లు తెలిపారు

పౌష్టికాహారంతో టీబీ నయం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున

ప్రజాశక్తి-ఉరవకొండ



కుష్టువ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న వైద్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున

పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు మందులు సక్రమంగా తీసుకుంటే టీబీ వ్యాధి నయం అవుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ ఏలోజీ సూచించారు. శనివారం ఉరవకొండ లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున ఆధ్వర్యంలో ఉచిత పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం కోసం తమ సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. నిరుపేదలైన 40 మంది టిబి వ్యాధిగ్రస్తులకు 5వసారి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడానికి లయన్స్ క్లబ్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. టిబి సోకినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ే కంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు టీబి రహిత సమాజం నిర్మించాలని ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో టీబీ వ్యాధి నిర్మూలనపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, వివరించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అంతేగాకుండా టీబీ సోకిన వారిని గుర్తించి ప్రభుత్వమే వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే మందులను సక్రమంగా ఉపయోగించుకున్నట్లయితే ఆరు నెలలలోపు టీబీ వ్యాధిని నయం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ట్రెజర్ నజీర్, రీజినల్ ఛైర్మన్ బాలచంద్ర, సభ్యులు గణేష్‌బాబు, ప్రభాకర్‌నాయుడు, నాగేశ్వర్‌రావు, టీవీ ల్యాబ్ సూపర్‌వైజర్ మాణిక్యాలరావు, ఎస్టిఎల్ఎస్ కుళ్లాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ కళాశాలలో 'రోల్‌ప్లే'

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని విజయనగర న్యాయ కళాశాలలో మధ్యవర్తిత్వం రోల్‌ప్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి గరికపాటి దీనబాబు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ విధానంలో విద్యార్థులకు రోల్ ప్లే ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా యామినీ మధ్యవర్తిగా, జెనీఫర్, శిరీషా న్యాయవాదులుగా, విష్ణుప్రియ, జొహన సార, శివ దత్తాత్రేయ కుటుంబ సభ్యులుగా, శ్రీలేఖ మధ్యవర్తిగా, మహిమ, కుమార్ గౌడ్‌లు న్యాయవాదులుగా, రేవతి, రేణుక, యశ్వంత్, జయలక్ష్మి లు కుటుంబ సభ్యులుగా వ్యవహరించారు. అలాగే రేవతి మధ్య వర్తిగా, వంశీకృష్ణ, వెంకటేష్ న్యాయవాదులుగా, లక్ష్మీనందన్, శివకుమారి, ఉమామహేశ్వరి కుటుంబ సభ్యులుగా ఏర్పడి మధ్యవర్తిత్వ సభ్యులుగా, ఇరుపక్షాల న్యాయవాదులుగా, కక్షిదారులుగా విద్యార్థులు తమ పాత్రలను చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్, వైస్ ప్రిన్సిపల్ ఎం.మహేష్, అధ్యాపకులు జే.సోని, ఆర్ కల్పన, ఐశ్వర్య, పివి నిర్మలాదేవి, భారతి, నాగరాజు, బాలాజీనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



మధ్యవర్తిత్వం రోల్‌ప్లే కార్యక్రమంలో వాదిస్తున్న న్యాయ విద్యార్థులు

యుసిసి ప్రయత్నాలను కేంద్రం ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

ముస్లిములకు వ్యతిరేకమైన యూనిఫాం సివిల్‌కోడ్‌ను తీసుకురావాలనుకున్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని టిప్పు సుల్తాన్ ఇతిహాద్ హుల్ ముస్లింమిన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రియాజ్‌బాషా శనివారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ముస్లిముల హక్కులకు భంగం కలిగించే విధానాలను అవలంబించడం బాధాకరమన్నారు. గతంలో ఎన్‌ఆర్‌సి, సిఎఎ లాంటి చట్టాలను కూడా తీసుకొచ్చిందన్నారు. తాజాగా యూనిఫాం సివిల్ కోడ్‌ను దేశమంతా అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటికే ఆ పార్టీ అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఆర్టికల్ 29 ప్రకారం తాము ప్రాథమిక హక్కులను కలిగి ఉన్నామన్నారు. దేశంలో ప్రతిపౌరుడూ తమ మతం ప్రకారం జీవించేందుకు రాజ్యాంగం అనుమతి ఇచ్చిందన్నారు. అయితే బిజెపి ప్రభుత్వం ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలను చేపట్టి ముస్లిముల మనోభావాలను దెబ్బతీయడం సరికాదన్నారు. వెంటనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ఆయా చట్టాలను రాష్ట్రంలో, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వార్డు సభ్యులు

ఉరవకొండ : పంచాయతీ పరిధిలోని 9, 10వ వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వార్డు సభ్యులు ఎం.రామాంజనేయులు, రవి శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ప్రజలు గెలిపించారని, అలాంటి ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే తమపై ఉన్న నమ్మకాన్ని కోల్పోతామన్నారు. పంచాయతీ సాధారణ సమావేశంలో ప్రతిపాదించిన పనులకు ఆమోదం తెలిపి వేగవంతంగా పనులు చేపట్టాలని కోరారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, డ్రెయినేజీ, సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు.

గేట్స్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అనుమతి

గుత్తి : గేట్స్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అనుమతి మంజూరైనటుల గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ఏపీ టెక్నికల్ బోర్డు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. పాలిసెట్ 2023 ఎంట్రెన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు త్వరలో జరగబోయే కౌన్సిలింగ్ ప్రక్రియలో గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ, సిఎస్ఈ,ఈఈఈ విభాగాల్లో ప్రవేశం కలిగే అవకాశం ఉందన్నారు. తమ కళాశాలకు ఏ గ్రేడ్ అటానమస్ హోదా రావడంతో పాటు ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు లభించడం ఆనందదాయకమన్నారు.

టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరిద్దాం..

ఆత్మకూరు : రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిద్దామని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాజీమంత్రి పరిటాల సునీతమ్మ, యువనేత పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఈనెల 29న చేపట్టాల్సిన బస్సుయాత్ర 26వ తేదీనే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. బస్సుయాత్రలో నియోజకవర్గంలోని ప్రజలు, టిడిపి, పరిటాల అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు

ఉరవకొండ : నియోజకవర్గ పరిధిలోని పిసి ప్యాపిలి, అరవకూరు గ్రామాలకు నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల చుట్టుపక్కల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు, రైతులు లోవోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే తాను విషయాన్ని గమనించి సిఎం జగన్, విద్యుత్ శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి విన్నవించగా సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధికారులు వెంటనే సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మూడు నెలల కాలంలో పనులను ప్రారంభించాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

నార్పల : మండల కేంద్రమైన నార్పల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న అనుమానాస్పదమైన వ్యక్తులు వాహనాలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రాజశేఖర్‌రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి నార్పల మండల కేంద్రంలోని లిపాతబస్టాండ్ లో, గ్రామ ప్రజలతో కలిసి లిగ్రామసభలి ఏర్పాటు చేసి, దొంగతనాల గురించి, చైన్ స్నాచింగ్ గురించి సైబర్ నేరాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు మండల కేంద్రంలో ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయ స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దష్టికి తీసుకురావాలని, గ్రామంలో గొడవలు పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైఎస్ఆర్ బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-అనంతపురం



ఆర్థికసాయం అందజేస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

నగరంలోని సోమనాథ్‌నగర్‌కు చెందిన షేక్ వలిబాషా కుటుంబానికి మంజూరైన వైఎస్ఆర్ బీమా సొమ్ము రూ.5లక్షలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు చేదోడుగా ఉండాలన్న సదుద్దేశంతో సిఎం జగన్ వైఎస్ఆర్ బీమాను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చారన్నారు. ఈ పథకం ద్వారా దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద చనిపోతే ప్రభుత్వం కుటుంబానికి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ దుర్గాదేవి, కన్వీనర్ రామచంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఆటో కార్మికుడు ఎన్‌పీ నాగమసూదయ్య కుటుంబానికి మంజూరైన జగనన్న బీమా అత్యవసర సాయం రూ.10వేలను డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సాయం కింద ప్రస్తుతం రూ.10వేలు అందజేశామని, మిగిలిన రూ.90వేలను బాధితుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సర్పంచి లక్ష్మీనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేంద్ర, సచివాలయ పోలీస్ హరిత, నాయకులు శంకర్‌రెడ్డి, బాలాంజనేయులు, దుద్దకుంట భాస్కర్‌రెడ్డి, వడ్డే పెద్దన్న, బోయ నాగరాజు, నాగన్న, వీరాంజనేయులు, వాలంటరీలు శివప్రసాద్, అనిల్‌కుమార్‌యాదవ్, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ ఆశయాలను కొనసాగిస్తాం

వర్ధంతి సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్



సూర్యనారాయణకు నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ ఆశయాలను కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం సమస్యలు, సంక్షేమ హాస్టల్ మౌళిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పడనపై సూర్యనారాయణ రాజీలేని పోరాటాలు చేశారనిన్నారు. ఆయన ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, శివ, శశి కుమార్, సూర్యచంద్ర, రాజేష్, కిరణ్, అనిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

సిఐటియు ఆధ్వర్యంలో 27న రక్తదాన శిబిరం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని గణేనాయక్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈనెల 27న సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు నిర్మాత, కార్మికోద్యమ నాయకుడు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 27న ఉపాధ్యాయ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, నగర కార్యదర్శి వై.వెంకటనారాయణ, ఎన్టీఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ 10 శాతం రాయితీ

అనంతపురం కలెక్టరేట్ : ఆర్‌టిసి బస్సుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే ప్రయాణికులకు టిక్కెట్ ధరలో రాయితీ ఇస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్ ఆధోని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌టిసి బస్సుల్లో హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, నెల్లూరు, బెంగుళూరు వంటి దూరప్రాంతాలకు ప్రయాణించే వారు ముందుగా రాను, పోను టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకుంటే టిక్కెట్ ఛార్జీలపై రాను 10 శాతం, పోను 10 శాతం రాయితీ లభిస్తుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పలువురికి పరామర్శ

శింగనమల : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురిని టిడిపి అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శనివారం పరామర్శించారు. ఇందులో భాగంగా మాజీ ఎంపిటిసి సి.బాగ్యలక్ష్మి, శింగనమల మాజీ ఎంపిటిసి చిన్నమేకల ముని తండ్రి చిన్నమేకల నల్లప్ప, శింగనమల వాల్మీకి వీధికి చెందిన టిడిపి కార్యకర్త తిరుపతయ్య భార్య సి.నాగమణిను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి చంద్రాయుడు, మాజీ ఎంపిటిసి ముని, కాయల సురేష్ యాదవ్, చిత్రచేడు ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

గుత్తి : పట్టణంలోని తురకపల్లి రోడ్డులో ఓ వ్యక్తి ఆక్రమించుకున్న రూ.లక్షలు విలువజేసే ప్రభుత్వ స్థలాన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఎపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని తురకపల్లి రహదారిలో సర్వే నంబర్ 465 లోని డిటిపిసి అప్రూవల్ లేఔట్‌లో రూ.60 లక్షలు విలువజేసే 5 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి దర్జాగా ఇల్లు కట్టుకుంటూ పబ్బం గడుపుతున్నాడని చెప్పారు. అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకున్న కబ్జాదారునిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కాశీం, మండల అధ్యక్షుడు రాము, అబ్బేదొడ్డి లాలెప్ప, దేవేంద్ర, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు కట్టించడమే లక్ష్యం


బుక్కరాయసముద్రం : ప్రతి లబ్ధిదారుడికీ ఇల్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారిణి ఐసిడిఎస్ శ్రీదేవి తెలిపారు. హౌసింగ్ డేలో భాగంగా శనివారం మండలంలోని అమ్మవారిపేట దగ్గర నిర్మిస్తున్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. త్వరగా ఇళ్లు నిర్మించుకుంటే ఆయా కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ, ఎంపిడిఒ విజయ్‌భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ నారాయణస్వామి, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఇజిఎస్, వెలుగు, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్లూరు : ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటి బిల్లులు సక్రమంగా పడుతున్నాయా.. లేదా.. సిమెంట్ ఇస్తున్నారా.. అని ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యోగానందరెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్, హౌసింగ్ ఎఇ లోకేష్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రిష్టయ్య, ఎపిఒ చెన్నకేశవులు, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంజినీరింగ్ సహాయకుడు సునీల్‌కుమార్, సంక్షేమ సహాయకులు గీత, హార్టికల్చర్ సహాయకుడు మురళి, ఎఎన్ఎం నాగజ్యోతి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్

తాడిపత్రి రూరల్ : ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ అందివ్వడమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాలతో జల్ జీవన్ మిషన్ పథకం కింద మండల పరిధిలోని గన్నెవారిపల్లిలో చేపట్టిన తాగునీటి కొళాయి పైప్‌లైన్ పనులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ శుద్ధజలం అందించాలన్న ఉద్దేశంతో దాదాపు రూ.55 లక్షల వ్యయంతో గన్నెవారిపల్లి పంచాయతీలో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయా పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సగర రవికుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో ఫాదర్స్‌డే



ఫాదర్స్‌డేలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

అనంతపురం : నగరంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ తండ్రి జీవితంలో తాను వెనుకబడుతూ పిల్లలని ముందుకు తీసుకువెళ్తాడన్నారు. అంతేగాకుండా పిల్లల ఓటమిలో వెన్నంటే ఉండి వారి విజయాన్ని చూసి మురిసిపోయేవాడన్నారు. అమ్మ పిల్లల్ని నవ మాసాలు మాత్రమే మోస్తుందని, నాన్న మాత్రం జీవితకాలం పిల్లల్ని వెన్నంటే ఉండి చూసుకుంటాడన్నారు. అనంతరం విద్యార్థులందరూ తమ తండ్రులందరికీ పాదాభివందనం చేయడంతో భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు అప్పలనాయుడు, మహేష్, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి భారతి, నీరజా, ప్రైమరీ ఇన్‌ఛార్జి తేజస్విని, ఎఒ గోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.